


...యిదుగంటలు దాటి, మరో పావుగంట ముందుకు నడిచింది గడియారం. 'ఇహ ...ళ్ళిపోదాం' అనుకొంటూ ఫైల్స్ మూసి పక్కకి జరిపేశాడు శేఖర్. ఇంతలో ...ింగ్‌డోర్ చప్పుడైంది. తలుపు ...సుకు లోపలికి వచ్చాడు సుందర్రావు.

"బయల్దేరబోతున్నారా?" అన్నాడు ...ర్ని చూస్తూ.

"అవును" ముఖం చిట్లించుకు జవా...చ్చాడు శేఖర్.

"ఒక్క అయిదునిముషాలు మీతో ...ట్లాడాలని ."

"కూర్చోండి, ఫర్వాలేదు" అన్నాడు ...ర్ మనసులో ఇష్టం లేకపోయినా.

'ఏం మాట్లాడులాడు? అదే మాలతి ...హార్సల్స్‌కి వెళ్ళటం లేదనే అడగ ...నికి వచ్చివుంటాడు. ఛ సిగ్గులేదూ! ... ! నాటకాలవాడికి సిగ్గేమిటీ?' అను...న్నాడు తన్లో తనే.

ఎదురుగా వున్న కుర్చీలో కూర్చు...న్నాడు సుందర్రావ్. ఒక నిముషం ఎలా ప్రారంభించాలా అని ఆలోచించాడు. నిజానికి అతనికి ఆ పరిస్థితిలో పడాల్సి రావటం యిబ్బందిగా వుంది. కానీ తప్పదు. మొదలుపెట్టాడు—

"మూడు రోజులుగా మీ అమ్మాయి రిహార్సల్స్‌కి రావటం లేదు" సగంలో ఆపి, రియాక్షన్‌కోసం అతని ముఖం లోకి చూశాడు. "అవును. తనకిహ నాటకాల్లో వెయ్యటం, నాటకాలవాళ్ళలో తిరగటం—యిష్టం లేదుట!" పెళుసుగా అన్నాడు శేఖర్.

"ఇన్నాళ్ళూ అత్యంత ఉత్సాహంగా మాకు చేయూత నిచ్చిన ఆమె, ఇలాటి నిర్ణయం తీసుకోవటానికి గల కారణం— నాకూ తెలిసింది" సుందర్రావు కంఠం విచారంగా పలికింది. "నేను మిమ్మల్ని. ఆమెనీ కూడా క్షమాపణ కోరుకుంటు న్నాను. నా తరపునా, మా సంఘం తరపునా!

ఆ లోకనాధం యిలాటి మేకవన్నె పులి అని యింతవరకూ నాకు తెలీదు!

ఇదివరకూ ఒకటి, రెండుసార్లు యిలాగే ఒకళ్ళిద్దరు ఆర్టిస్టులు మానేసి. ఏవో యితర కారణాలు చెప్తే. నిజమే నని నమ్మాను.

కానీ. యీసారి నాకు అనుమానం వేసింది. మాలతి నాకు బాగా తెల్సు.

నాటకం వేస్తున్నామనగానే అంత ఉత్సాహంగా ముందుకి వచ్చిన మనిషి, అర్థాంతరంగా చెప్పనైనా చెప్పకుండా మానుకోవటంలో తేలికైన సాకు వుంటుందని నమ్మలేకపోయాను.

ఆరా తీయగా, మిగతావాళ్ళు చెప్పారు లోకనాథం ప్రవర్తన అసభ్యంగా ఉంటోందని. అతణ్ణి నిలదీసి, అడిగి, విషయం తెలుసుకోగానే, నాకు కోపంతోపాటు అసహ్యం కలిగింది.

ఏదో డబ్బున్నవాడు, ఉత్సాహం వున్నవాడు అని, అతడికి నటనలో ప్రతిభ లేకపోయినా మా అసోసియేషన్లో స్థానమిచ్చాం.

తీరా—అతడి ప్రవర్తన యింత వంకరగా, మా సంస్థకే అప్రతిష్ట తెచ్చే విధంగా వుంటుందని వూహించలేదు.

ఆఫ్టరాల్, వాడి డబ్బుతో మా నోరు మూయగల ననుకున్నాడేమో! వెంటనే నాలుగూ దులిపేసి, వాడిని మా సంస్థలోంచి తొలగించేశాను!"

"లోకనాథాన్ని . తొలగించారా?" ఆశ్చర్యంగా అడిగాడు శేఖర్.

"అవును. మళ్ళీ అటుకేసి రానక్కర్లేదని ఖండితంగా చెప్పేశాను. డబ్బు తక్కువగా వుంటే, ఆడంబరాలు, ఖర్చులు తగ్గించుకుంటాం. అంతే తప్ప, నీతిలేని వాణ్ణి—డబ్బుకోసం — భరించదల్చుకోలేదు."

సీరియస్‌గా అన్నాడు సుందర్రావ్. అతను వాళ్ళు వేసే నాటకాలకి డైరెక్టర్.

అతడి మాటల్ని వింటూ, మౌనంగా వూరుకున్నాడు శేఖర్. మళ్ళీ మొదలు పెట్టాడు సుందర్రావ్.

" ..కనుక,దయచేసి మీ అమ్మాయిని తిరిగి రిహార్సల్స్‌కి పంపాల్సిందిగా మా సంస్థ సభ్యులందరి తరఫునా మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను."

"సారీ, అలా కుదర్దు లెండి. ఆమెకిప్పుడు ఇంట్రస్టు బొత్తిగా పోయింది."

"అలాగంటే, నేనేం చెప్పలేనండీ! కానీ, కేవలం మొన్న జరిగిన అవాంఛనీయమయిన సంఘటన తప్ప, మరే కారణమూ లేదు—ఆమె నాటకం మానుకోటానికి—అనుకుంటాను."

"ఆ సంఘటన మాత్రం తక్కువైనదా? రేపు పెళ్ళికావల్సిన పిల్లకి అలాటి సంఘటన మానసికంగా ఎంత గొడ్డలిపెట్టో వూహించండి.


ఏమైనా, నాటకాల వాళ్ళు, మీకు యిలాంటివి అంత సీరియస్‌గా తీసుకోగలవి కాకపోవచ్చు. తేలిగ్గా తీసిపారేసి, మర్చిపోగలవీ కావచ్చు.

కానీ, ఆమెకి మాత్రం యీ సంఘటనతో నాటకాలంటేనే — నాటకాల వాళ్ళంటేనే అపరిమితమైన అసహ్యం ఏర్పడింది!

నేనూ ఆమెని ఖండించదల్చుకోలేదు—"

ఆ మాటల్తో సుందర్రావు మొహం ఎర్రబారింది.

"నాటకాలవాళ్లు - నాటకాలవాళ్ళంటూ" అతడంత వ్యంగంగా మాట్లాడటం అతణ్ణి మరింత బాధించింది. కానీ—అందుకు కారకుడు తాము తమవాడని నమ్మిన లోకనాథమే! తప్పు తమ దగ్గరుంచుకుని తొందరపడటంలో అర్థం లేదు. అందుకే మళ్ళీ సహనం తెచ్చుకు అన్నాడు—



"మీరన్నది పూర్తిగా సమర్థనీయమే! కానీ, ఒక్క నిజం గూడా మీరు గుర్తించాలి.

కేవలం మొన్నటి సంఘటన వలన నాటకాల వాళ్ళంతా అలా అసభ్యంగా ప్రవర్తిస్తూ వుంటారన్న నిర్ణయానికి రావటం అన్యాయం!

అటువంటి సంఘటన్లు లోకనాథం లాటి నీతిలేని దుర్మార్గులవల్ల జరుగుతాయిగానీ — నాటకాలు వేసేవాళ్ళందరి వల్లా జరగవు.

అవినీతి ఎక్కడైనా వుంటుంది. అవినీతిపరులు నాటకాలవాళ్ళలోనూ వుండొచ్చు. అంతే తప్ప—నాటకాల సమాజాల సభ్యులంతా అవినీతిపరులే కారు—బయట సంస్కారపు బురఖాల్లో వున్నవాళ్ళంతా నీతిమంతులు కానట్టే!

అలాటి ఒకళ్ళిద్దరు దుర్మార్గుల కారణంగా మీలాటి సంస్కారవంతులే నాటక సమాజాల్ని వెలివేస్తే—కళోద్ధరణ జరగటం అసంభవమైపోతుంది. కళ వెనుక చేరే అటువంటి చీడపురుగులని ఏరి పారెయ్యాలి తప్ప—కళనే వెలివెయ్యలేం కదా!"

"ముగ్గున్న చోటేకదా, పురుగులు చేరేది!" వ్యంగ్యంగా అన్నాడు శేఖర్.

చెలరేగిన ఉద్రేకాన్ని, కష్టమ్మీద అదుపులోకి తెచ్చుకున్నాడు సుందర్రావు—

"మీరంత అన్యాయంగా మాట్లాడటం బాగాలేదు సార్! ఆ రాస్కెల్‌గాడలా బిహేవ్ చేశాడని, మేమంతాగూడా అంతేనంటారా? మీరు నన్నుగూడా అనుమానించగలరా? చెప్పండి.

ఇలాటి అనుమానాలతో సంసారస్త్రీలు

దూరం చేస్తుండబట్టే. కళల కొకనాడు కాణాచిగా విలసిల్లిన మనగడ్డ, ఇవాళ కళావిహీనమై యాంత్రికమైపోతోంది.

దయచేసి, నన్నూ—నా బాధనీ అర్థం చేసుకోండి.

అలా చెడుగా ప్రవర్తించేవాళ్ళు కేవలం నాటక సమాజాలలోనే వున్నారంటారా—వాటికి దూరంగా వున్నంత మాత్రాన భద్రత వుంటుందనుకోటానికి?

రాత్రి తొమ్మిది దాటాక, ఒంటరిగా రోడ్డుమీదికి వచ్చేపాటి భద్రత వుంటుందంటారా మన స్త్రీలకి?

మిట్టమధ్యాహ్నాలు కూడా కొన్నిచోట్ల ఒంటరిగా తిరగలేరు మన యువతులు—యీనాటికీ!


మంచీ-చెడూ, నీతి-అవినీతి బొమ్మా-బొరుసుల్లాటివి సార్! రెండూ కలిసే వుంటాయి ఎక్కడైనా!

అందువల్ల మనం ఆ రెంటినీ విడదీసి చూడగలగటం అసంభవం! చెడుపట్ల, అవినీతిపట్ల శ్రద్ధ తీసుకు దూరంగా వుండగలగటమే మనం చేయగల పని! వాటి కారణంగా, సామూహికంగా ఏ సమాజాన్నీ నిందించటం—మన బోటి సభ్య మానవులకి తగదు."

ఇబ్బందిగా కదిలాడు, అతడి మాటల్ని అంగీకరించలేక శేఖర్.

"మీరెన్నైనా చెప్పండి. ఒకసారి విరిగిన మనసు తిరిగి అతకటం కష్టం. మాలతిలో ఆ భావం లోతుగా పాతుకుపోయింది. ఇంక ఏం చెప్పి, మనసు మార్చటం కష్టం. మీరా ఆశ వదులుకోవటం మంచిది." ఖండితంగా అన్నాడు.

"అది మా దురదృష్టం. అయితే



"వీడొక్కడే ఇలా సోమరిపోతుగా తయారయ్యాడండీ_వీడితో ఎలా వేగాలో నా కర్థం గావడంలేదు!!"

ఇన్నాళ్ళూ రిహార్సల్ చేసి, నాటకం కేవలం మరో నాలుగు రోజుల్లోకి రాగానే ఆమె మానుకోవటం మాకు చాలా బాధగా వుంది.

మరెవర్నన్నా తీసుకుంటే, 'పికప్' చెయ్యటమూ కష్టమే! వాళ్ళు 'మాలతి గారెందుకు మానేశారని' అడిగితే, జవాబు చెప్పటమూ కష్టమే!

మీరు మరోసారి ఆలోచించి, ఆమెతోనూ చెప్పండి. రేపటివరకూ నేను ఆశతో ఎదురుచూస్తాను. శలవ్!"

రెండు చేతులూ జోడించి, వెళ్ళిపోయాడు సుందర్రావు.

* * *

బజార్లో పని చూసుకుని, ఇంటికి బయల్దేరిన శేఖర్‌కి ఓసారి పద్మనాభం దగ్గరికి వెళ్ళాలన్న విషయం గుర్తొచ్చింది. స్కూటర్ని అటు మళ్ళించాడు. దారిలో అనుకున్నాడు, సుందర్రావు వచ్చి వెళ్ళాడని గూడా చెప్పాలి పద్మనాభంతో అని.

'అసలు పద్మనాభమే కదూ యిలా

లోకనాథంగాడు మాలతిని ఏదో అసభ్యంగా అన్నాడనీ, ఆమె బాధపడిందనీ తనతో చెప్పింది! తను పిల్చి అడిగితే తప్ప మాలతి చెప్పిందా!

నిజంగానే పద్మనాభం అన్నట్టు ఈ నాటకాలవాళ్ళతో అమ్మాయిని పాల్గోనిస్తే బావుండదు కూడా!

నాటకాలవాళ్ళని అనేసరికి ఆ సుందరావుకి ఎంత కోపం వచ్చిందో!

వాడూ, వాడి నాటకం డైలాగులూనూ!

అవినీతి అంతటా వుందిట! సంసారుల్లోనూ, సంస్కారుల్లోనూ కూడానా?

పెద్ద—అతని కబుర్లకి పడిపోతాననుకున్నాడు గాబోలు!'

మనసులోనే అనుకున్నాడు.

ఆలోచనల్లోనే పద్మనాభం ఇల్లు వచ్చేసింది. వరండాలోగానీ, ముందు గదిలో గానీ లైట్లు వెలగటంలేదు.

'ఇంట్లోగాని లేడా? ఎక్కడికి వెళ్ళాడబ్బా?' అనుకుంటూ వరండాలోకి అడుగుపెట్టాడు. గబుక్కున ఆగిపోయాడు.

లోపల్నుంచి మాటలు, చిరు ఘర్షణా విన్పిస్తున్నాయి.

'ఒదలండి బాబూ! మీ కిది న్యాయం కాదు. మా మాప( నాకోసం ఎదురు చూస్తుంటాడు.'

ఎవరిదా గొంతు?

'ఫర్లేదులే! ఎవ్వరికీ తెలియదు. నీ క్కావల్సిన పది రూపాయలే కాదు, మరో పది గూడా యిస్తాను. ఒక్క అరగంటలో వెళ్ళిపోదువుగాని! మీ అమ్మగారు పదింటి దాకా రారు. ఎందుకు నీకింకా భయం?'

కుర్చీ తోసిన చప్పుడు—

'ఛీ .వొదులు. . .అరుస్తాను జాగర్త ....నీ పాడుబుద్ధి యిదా .'

'ఏడిశావ్‌లే? అల్లరి చెయ్యకు. రా '

'ఛీ!....దూరంగా వుండు. దగ్గరికొచ్చావో .'

కుర్చీ తోసిన చప్పుడు—

ఇహ ఆగలేకపోయాడు శేఖర్. దబదబ తలుపులు బాదాడు.

గబుక్కున లోపలి ధ్వనులన్నీ ఆగిపోయాయి.

మరో నిముషంలో లోపలి తలుపు తెరుచుకుంది.

చెదరిన జుట్టు, చెమటపట్టిన ముఖం, వొళ్ళూ, వొణుకుతున్న కాళ్ళతో తలుపు తీశాడు పద్మనాభం.

"ఓ! నువ్వా . రా రా ."

తడబాటుగా అన్నాడు.

అతడికి జవాబు చెప్పకుండా, తెరిచిన తలుపుల్లోంచి ఆ అస్తవ్యస్తమయిన దుస్తుల్తో దూసుకుపోయిన 'ఆమె'ని చూశాడు శేఖర్! ఆతడి చూపుల్ని గమనించాడు పద్మనాభం.

"పాడుముండ! మొగుడికి జబ్బుగా వుందిట! డబ్బు కావాలిట. గదిలో కూర్చుని చదువుకుంటుంటే, తలుపులేసేసి వచ్చింది. తనని వాడుకునయినా సరే—డబ్బు యివ్వాలిట . ఏమనుకుంటోందో నన్ను! పాడు మనుషులు.. పాడు బుద్ధులు "

"షటప్!" ఒక్కెరగని కోపంలో అరిచాడు శేఖర్. "నేను అన్నీ విన్నాను. ఎవరు పాడు మనుషులో....ఏవి పాడు-బుద్ధులో....తెలిపింది!

ఛ....ఛ.... స్టేజిమీద నలుగుర్ని అలరించటానికి నాటకాలాడటంలో తప్పు లేదు పద్మనాభం, ఇలా జీవితంలోనే నటించబోవటం క్షమార్హం కాదు!

అందరినీ వేలెత్తి చూపుతూ తిరగటం కాదు—మనమూ మనుషుల్లా బతకగల గాలి.

సంస్కారపు బురఖాలో దూరి, అవినీతి పన్లు చెయ్యటం కాదు-ఎక్కడున్నా నైతిక విలువలు పతనం కాకుండా కాపాడుకోగలగాలి!"

విసురుగా అనేసి, అక్కడొక క్షణం కూడా నిలవకుండా బయటికి నడిచాడు శేఖర్. మరునిమిషంలో స్కూటర్ స్టార్టయిపోయింది.

*　　*　　*

మర్నాడుదయం ఆఫీసుకి వెళ్ళబోతూ కూతుర్ని కేకేశాడు శేఖర్.

"చూడమ్మా! ఇవాళ్టినించీ నువ్వు మళ్ళీ ఆ రిహార్సల్స్‌కిట వెళ్ళు. పాపం! నిన్న మీ డైరెక్టర్ వచ్చి చాలాసేపు బ్రతిమాలి వెళ్ళాడు.

ఆ లోకనాధాన్ని తీసేశారుట్లే యూనిట్లోంచి.

ఇహనించీ వెయ్యకపోతే నీ యిష్టం-ఈసారికి మాత్రం వెళ్ళు పాపం!"

అన్న తండ్రి మాటలు విని-విషయం తెలియక విస్తుపోయింది మాలతి! ***

